
www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 3 ఆగస్టు 2023

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ఎపి జెన్కోలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి-ముత్తుకూరు: ఎపి జెన్కోలో పనిచేస్తోన్న కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంటు చేయాలని జెపిసి స్ట్రగుల్ కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక ఏ బ్లాక్ నుంచి ఎపి జెన్కో గేటు దగ్గర వరకూ జేపీసీ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ ఏపీ జెన్కోలో పనిచేస్తోన్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి గోద భాస్కర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో నాయకులు రమణ రావు, నాగరాజు, ఆదిశేషయ్య, నక్క శ్యాంప్రసాద్, ఎ.అనిల్ కుమార్, సునీల్, గోద సతీష్, పెదకాల సుబ్బలక్ష్మి, భార్గవ్ హరీష్, బి. నాగార్జున, నరేష్, శివ, దిలీప్ పాల్గొన్నారు.



నిరసనలు చేస్తున్న నాయకులు

రొట్టెల పండుగ ముగింపు..!

..మున్సిపల్, పోలీసు సేవలు భేష్ ..రాజకీయాలకతీతం

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

రొట్టెల పండుగ ముగిసింది. గతేడాది 29 నుంచి 2వతేదీ వరకు ఐదు రోజులపాటు జరిగిన రొట్టెల పండుగ బుధవారం ముగిసింది. కలెక్టర్ ఎం. హరినారాయణన్ ఆధ్వర్యంలో పోలీసు, మున్సిపల్, ఆరోగ్య, రెవెన్యూ అధికారుల సమన్వయంతో రొట్టెల పండుగ ప్రశాంతంగా ముగిసింది. భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించారు. రాజకీయ పార్టీల నేతల ప్రమేయం లేకుండానే అధికారులు సమన్వయంతో ఘనంగా రొట్టెల పండుగ నిర్వహించారని అభినందనలు వెల్లువెత్తాయి. రొట్టెల పండుగ ఘనంగా ముగిసింది. నెల్లూరు బారాషహీద్ దర్గాలో స్వర్ణాల చెరువు వద్ద హడావుడి తగ్గింది. గత నెల 29న మొహర్రం సందర్భంగా రొట్టెల పండుగ ప్రారంభమైంది. ప్రతేడాది రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధుల హడావుడి అధికంగా కనిపించేది. సినీ, రాజకీయ ప్రముఖులు భారీగా హాజరయ్యేవారు. ఈ ఏడాది



కమిషనర్‌ను సన్మానిస్తున్న కమిటీసభ్యులు

రాజకీయ, సినీ ప్రముఖులు ఎవరూ హాజరుకాలేదు. ప్రజా ప్రతినిధుల పాత్ర నామమాత్రంగానే సాగింది. గతంలో స్థానిక ఎంఎల్ఎ, మంత్రులు దగ్గరుండి పోటీ పడి ఏర్పాట్లు చేసేవారు. గతేడాది నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర రెడ్డి అంతా తానై వ్యవహరించేవారు. ప్రభుత్వ నిధులు ఖర్చుచేసినా అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చేసేవారు. ఈ ఏడాది శ్రీధర్‌రెడ్డి టిడిపిలో చేరడంతో ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఇన్‌ఛార్జ్‌గా అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహించారు. కలెక్టర్ ఎం. హరి నారాయణన్ దగ్గరుండి పర్యవేక్షణ చేశారు. ఎస్‌పి తిరుమలేశ్వరరెడ్డి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సిసి కెమెరాలు, అవుట్ పోస్టులతో పాటు అడుగడుగునా పోలీసుల నిఘా పెట్టారు. ఎక్కడా ఇబ్బందులు జరగలేదు.

రొట్టెల పండుగ విజయవంతం (ప్రజాశక్తి-నెల్లూరు)

స్థానిక దర్గామిట్ట ప్రాంతంలోని బారాషహీద్ దర్గా ప్రాంతంలో గత నెల 29నుంచి ఈ నెల 2వ తేది వరకు అంగరంగ వైభవంగా జరిగిన రొట్టెల పండుగ ప్రతిష్ఠ దేశవ్యాప్తంగా మరింత విస్తరించ చేసిందని ఎంపి, రూరల్ నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకరరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. రొట్టెల పండుగ విజయవంతం కావడంతో బుధవారం జరిగిన ముగింపు సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రొట్టెల పండుగ నగరంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో ఘనంగా జరుగుతుందన్నారు. అన్ని సంవత్సరాల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని రొట్టెల పండగలో పాల్గొనేందుకు విచ్చేసిన భక్తులకు ఎటువంటి లోటుపాట్లు కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ ఒక ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేశామన్నారు. అంతే కాకుండా రొట్టెల పండుగ జరిగినన్ని రోజులు జిల్లా అధికారులందరూ ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, 24 గంటలు దర్గా ప్రాంతంలో పర్యవేక్షిస్తూ భక్తులకు ఇబ్బంది కలుగకుండా సేవలు, సూచనలు చేస్తూ పనిచేయడం వల్ల పండుగ విజయవంతంగా ముగిసిందన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, ఎస్‌పి హైమావతి, తదితరులు పాల్గొన్నారు.



కమిటీ సభ్యులను సన్మానిస్తున్న ఎంపి ఆదాల



ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం

ప్రజాశక్తి-నెల్లూరు: ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యంతో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ , వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్ పథకాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు అందచేస్తున్న పౌష్టికాహారాన్ని కిట్ల రూపంలో వారి, వారి ఇళ్ల వద్దకే పంపిణీ చేసే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఇన్‌ఛార్జి కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ తెలిపారు. మహిళాభివద్ది శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ కూర్మనాథ్ మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆ క్రమంలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ , వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్ పథకాల ద్వారా అందచేస్తున్న పౌష్టికాహారాన్ని కిట్ల రూపంలో గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు వారి ఇంటి వద్దకే పంపిణీ చేసే కార్యక్రమాన్ని సిఎం ప్రారంభించారన్నారు. అందులో భాగంగా జిల్లాలో వై.ఎస్.ఆర్ సంపూర్ణ పోషణ టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కింద జిల్లా లోని 2,934 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వై.ఎస్.ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు వారి ఇంటి వద్దకే అందచేయడం జరుగుతుందన్నారు. మొదటి విడతలో 3 కేజీల బియ్యం, 1 కేజీ కందిపప్పు, అర కేజీ ఆయిల్, 13 కోడి గుడ్లను, 2.5 లీటర్ల పాలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. రెండో విడతలో 2 కేజీల రాగి పిండి, 1 కేజీ అటుకులు, కేజీ వంతున బెల్లం, వేరుశనగ చిక్కీలు, ఎండు ఖర్జూరం, 2.5 లీటర్ల పాలు, 12 కోడి గుడ్లను అర్హులందరికీ అందజేస్తుం దన్నారు. ఈ కిట్ల పంపిణీలో ఎటువంటి అవక తవకలకు అవకాశం లేకుండా ముఖ గుర్తింపు పొందిన అటెండెన్స్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు అందజేసేందుకు చర్యలు తీసుకున్నా మన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి హేన సుజన, వెంకటేశ్వర రావు, సిడిపిఒ లు, సూపర్‌వైజర్లు, గర్భిణులు, బాలింతలు, పాల్గొన్నారు.

ప్రజా పోరుయాత్రను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంటేశ్వర్లు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి: నెల్లూరు రూరల్ పరిధిలో స్థానిక సమస్యలపై ప్రజాపోరు యాత్రను సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు జెండా ఊపి ప్రారంభించారు. నెల్లూరు రూరల్ ప్రాంతమైన 17వ డివిజన్ కొరివారి కండ్రిగ నుంచి నారాయణ ఆస్పత్రి సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఆకుతోట, వికే నగర్, శ్రామికనగర్, అపోలోసెంటర్, ఎలకశెట్టి సంఘం, ముత్తుకూరు రోడ్డు సెంటర్, 18వ డివిజన్ సర్వేపల్లి కాలువ కట్ట, 19వ డివిజన్, వెంకటరెడ్డినగర్, మహలక్ష్మగుడి సెంటర్ వరకూ పోరు యాత్ర జరిగింది. అడుగడుగున మహిళలు నాయకులు మంగళహారతులిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, కిన్నెర కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై పన్ను బారాలు పెంచుతుందని, ఇంటి, నీళ్ల పన్నులు, కరెంట్, బస్ ఛార్జీలు పెంచిందన్నారు. అనేక రకాల పేర్లతో కరెంట్ ఛార్జీలు పెంచి ప్రజలపై తీవ్ర భారం మోపుతున్నారని తెలిపారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా జగన్ ప్రభుత్వం చెత్త పన్ను వేసి రాష్ట్ర ప్రజలు జీవించలేని పరిస్థితి తీసుకొచ్చిందన్నారు. రాష్ట్రంలో మహిళలపై దళితులపై మైనార్టీలపై నిత్యం దాడులు జరుగుతు న్నాయని తెలిపారు. దీన్ని సిపిఎం ఖండిస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అంబానీ, అదాని, టాటా లాంటి కార్పొరేట్ వ్యక్తులకు పెద్దపీట వేస్తున్నానని వీటిలో అన్నిటిపై ప్రజా పోరుయాత్ర నిర్వహిస్తు న్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నజీర్, మధు, ప్రసాద్, మహాలక్ష్మమ్మ, దుర్గా, హైమావతి, సంపత్, షంషాద్, షాహినాబేగం, బాబు, కొండా ప్రసాద్, అబ్దుల్ అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ మహిళలపై హింసను ఆపాలి:ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి: మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఆపేందుకు ప్రధానమంత్రి మోడీ పూనుకోవాలని, హింసను అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని, రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్న అరాచక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. తొలుత కెవిసి కాలేజీ నుంచి ఆత్మకూరు బస్టాండ్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఆత్మకూరు బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.శ్రీహర్ష మాట్లాడుతూ,90రోజుల నుంచి మణిపూర్‌లో మైతే, కుకి తెగలమధ్య మొదలైన హింసకాండవల్ల 150 మంది హత్య చేయబడ్డారన్నారు. ప్రతి రోజూ మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని, అనేకమంది కుకి తెగకు సంబంధించిన గిరిజనుల గహాలను తగలబెట్టారన్నారు. ఇంత విధ్వంసం జరుగుతున్నా ప్రధాని మోడీ కనీసం



మానవహారం చేస్తున్న విద్యార్థినులు

స్పందించకపోవడం చూస్తే మణిపూర్లో జరుగుతున్న హింసకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అండదండలతో జరుగుతుందని విమర్శించారు. తక్షణం మాణిపూర్ లో శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. అల్లర్లకు పాల్పడే అరచకశక్తులపై కఠిన చర్యలు తీసుకుని మాణిపూర్ లో శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో జిల్లా కమిటీ సభ్యులు వినయ్,సిటీ కమిటీ సభ్యులు శ్రీను, హేమంత్, ఫుని, వాసు, మధు, కష్ణ, హర్ష, సుదర్శన, పాల్గొన్నారు.

మహా 'శక్తి' చాటండి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : మహిళలు రానున్న ఎన్నికల్లో శక్తి చాటాలని నెల్లూరురూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పొట్టేపాళెం గ్రామంలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మటా ్లడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు నేరుగా మీ ఇంటికే చేరుతా యన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుకొనే ప్రతి బిడ్డకు సంవత్స రానికి 15వేల రూపాయలు నేరుగా ఆ తల్లికే చేరుతాయన్నారు. దీపం పేరుతో ప్రతి ఇంటికి సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు.కార్యక్రమంలో టిడిపి నేత తాళ్లపాక అనురాధ, కోటంరెడ్డి గిరధర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కోటంరెడ్డి

కమిషనర్ ఆకస్మిక తనిఖీ


ప్రజాశక్తి-నెల్లూరు: స్థానిక 9వ డివిజను నవాబుపేట, బంగ్లాతోట, కుసుమ హరిజన వాడ, యనమల పాళెం తదితర ప్రాంతాలలో సురక్షిత మంచినీటి సరఫరాను నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ డివిజనులో మంచినీటి సరఫరా గురించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసు కున్నారు. నిర్దేశించిన సమయానికి నీటి సరఫరా జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధి కారులను సూచించారు. మంచినీటి సరఫరాలో ఏవైనా అంతరయాలు, సమస్యలు ఉంటే స్థానిక సచివాలయ అమెనిటీస్ కార్యద ర్శుల, ఇంజినీరింగు అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలకు పరిష్కారం పొందాలని ప్రజలకు కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ఎస్.ఇ సంపత్ కుమార్, ఈ.ఈ చంద్రయ్య, డి.ఈ అనిల్ కుమార్, కార్యదర్శులు, పాల్గొన్నారు.

మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలోని గర్భిణులు, చిన్నారులకు పూర్తిస్థాయిలో వాక్సినేషన్ అందించేందుకు మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచిం చారు.బుధవారం జూమ్ సమావేశంలో మిషన్ ఇంద్రధనస్సు, జాతీయ నులి పురుగుల నివారణ దినోత్స వంపై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ అధి కారులకు, వైద్యులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ఒ డాక్టర్ పెంచలయ్య మాట్లా డుతూ గర్భి ణులు, ఐదేళ్ల లోపు చిన్నారులకు వ్యాక్సినేషన్ అందిం చడంతోపాటు, వ్యాక్సినేషన్ డోసులు క్రమ పద్ధతిలో వేయించుకోని వారిని గుర్తించి వారందరికీ పూర్తిస్థాయిలో వ్యాక్సినేషన్ అందించడమే లక్ష్యమన్నారు.

'వైసిపి పాలనలో అరాచకం'

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: వైసిపి ప్రభుత్వ పాలనలో ఈ నాలుగేళ్లు ప్రజలు నరకం చూశారని మాజీ మంత్రి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. బుధవారం మండలంలోని వెంకన్నపాలెంలో టీడీపీ రచ్చబండ కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా చంద్రమోహన్ రెడ్డి వైసీపీ పాలనపై నిప్పులు చెరిగారు. సిఎం జగన్మోహన్ రెడ్డి అసమర్ధ పాలన కారణంగా రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం మూడవ స్థానంలో ఉందన్నారు. అంతేకాక వైసీపీ అవినీతి పాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు వలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వైసీపీ నాయకులు ఇసుక దందా వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని ధ్వజమె త్తారు. మరోవైపు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గాన్ని



రచ్చబండ కార్యక్రమంలో సోమిరెడ్డి

భ్రష్టు పట్టించారని ఆరోపించారు. గుడ్లూరువారి పాలెం కు చెందిన వెంకటసుబ్బారెడ్డిని కేవలం మిక్స్ కాలనీలో నీటి సరఫరా పనులు ప్రారంభించిన నేరానికి అరెస్టు చేశారని, ఇటువంటి దుర్మార్గాలు గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. మంత్రి దుర్మార్గాలను నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో బహిర్గతం చేస్తానని తెలిపారు.. మండల టిడిపి అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర, మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు, తిరుపతి పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి కొణతం రఘుబాబు, వీరబోయిన గంగాధర్, బైన బోయిన శ్రీనివాసులు, ఆవుల మునిరత్నం, చావా కోటయ్య నాయుడు, చింత సీతారామయ్య, ఊటుకూరు అవినాష్, ఊటుకూరు శ్రీనివాసులు, స్థానిక మత్స్యకార గ్రామాల ప్రతినిధులు కార్యకర్తలు వెంకటాచలం మనుబోలు మండల టిడిపి నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోట్లపూడి నుంచి టిడిపిలోకి చేరికలు

మండలంలోని పోట్లపూడి గ్రామం నుంచి సుమారు 150 మంది స్థానిక టీడీపీ నేతలు, ప్రముఖ న్యాయవాది, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈదూరు భాస్కరయ్య, కనుమూరు ప్రతాప్ రెడ్డి నాయకత్వంలో బిజెపి నుంచి టిడిపిలో చేరారు. మాజీ మంత్రి సోమిరెడ్డి వీరికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మహిళలే టిడిపికి బలం

ప్రజాశక్తి-కందుకూరు: రాజమండ్రిలో జరిగిన మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు విడుదల చేసిన భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టోలో భాగంగా మహిళల కోసం మహాశక్తి అనే పథకం ప్రవేశ పెట్టడం జరిగింది.మహాశక్తి పథకం ద్వారా కందుకూరు నియోజకవర్గ పార్టీ మహిళల ఆధ్వర్యంలో 40 రోజులపాటు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో తిరిగి మహాశక్తి పథకం ద్వారా మహిళలకు చేకూరే లబ్ధిని వివరించాలని పార్టీ కార్యాలయంలో తెలుగు మహిళా విభాగం ఆధ్వర్యంలో సమావేశం బుధవారం నిర్వహించారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న ఇంటూరి

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు , ఎంఎల్‌సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ హాజరయ్యారు.నాగేశ్వరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహిళలకు ఆస్తి లో సమాన వాటా హక్కు కల్పించిందన్నారు.డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలని ఆర్థికంగా ఆదుకునేందుకు కషి చేసిందని తెలిపారు.. గత తెలుగుదేశం పార్టీ అధికారంలో రాజకీయంగా మహిళలకు అనేక అవకాశాలు కల్పించిందన్నారు.మహా శక్తి పథకం లోని 4 అంశాలు ద్వారా మహిళలకు ప్రయోజనాలను బాగా వివరించాలని తెలుగు మహిళల ను కోరారు. గత నాలుగు సంవత్సరాల నుంచి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలపై వేధింపులు ఎక్కువయ్యాయన్నారు. రాజకీయంగా మహిళలకు సముచిత స్థానం కల్పించడంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి విఫలమయ్యారని విమర్శించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో మహిళల అభివద్ధి కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని ఆనాటి నందమూరి తారక రామారావు నుంచి ఈనాటి చంద్రబాబు నాయుడు వరకు మహిళా సాధికారతకు కషి చేశారని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దష్టి సారిస్తున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం బుధవారం మంత్రి మండలంలోని నరుకూరు రిషి గ్రాండ్ కళ్యాణ మండపంలో వివిధ శాఖలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కషి చేస్తోందన్నారు. అందుకోసం జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష తదితర కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని చెప్పారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి

ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని 98 శాతం పైగా తమ సమస్యలు పరిష్కరించుకున్నట్లు తెలిపారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో కష్టపడుతున్నారని పేర్కొన్నారు. అనంతరం మంత్రి మండలంలోని 22 పంచాయతీలలో గ్రామాల వారీగా సమస్యలు తెలుసుకొన్నారు. అపరిష్కత సమస్యలన్నింటినీ అక్కడక్కడే పరిష్కరించే విధంగా అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారం విషయంలో మంత్రి కాకాణి చూపిన చొరవను 22 పంచాయతీల నాయకులు, ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎపి మహిళా అభివద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ టేక్ హోం రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి, కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, ఎంపీపీ స్వర్ణలత, సచివాలయాల అధ్యక్షులు తలమంచి సురేంద్ర బాబు, తహశీల్దార్ హమీద్, ఎంపీడీఓ కన్నం హేమలత, వివిధ శాఖల అధికారులు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పింగళి వెంకయ్య జయంతి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి: స్థానిక నగర పాలక ప్రాథమిక పాఠశాలలో బుధవారం జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. భాస్కర్ రావు విద్యార్థులతో కలిసి ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పింగళి వెంకయ్య, స్వాతంత్ర్య సమర యోధుడు, భారతదేశ జాతీయ పతాక రూపకర్త. అతను 1916లో "భారత దేశానికి ఒక జాతీయ పతాకం" అనే ఆంగ్ల గ్రంథాన్ని రచించారు. ఈ సందర్భంగా ఆయన జీవిత చరిత్ర గురించి పిల్లలకు తెలియజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పొదలకూరు: పింగళి వెంకయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని శ్రీ గాయత్రి స్కూల్లో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటుచేసి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ పింగళి వెంకయ్య జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు వివరించారు. జాతీయోద్యమ కర్తగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా ఆయన వీరోచిత జీవితం గడిపారన్నారు.



పొదలకూరులో

వందేమాతరం ఉద్యమం, హోం రూల్ ఉద్యమం, ఆంధ్రోద్యమం లాంటి ఉద్యమాలలో ఆయన పాత్ర కీలకమన్నారు. ఆయన సేవలను గుర్తిస్తూ భారత ప్రభుత్వం పింగళి వెంకయ్య పేరున 2009 తపాలా బిళ్ళ ను విడుదల చేసిందని గుర్తుచేశారు.కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ చంద్రబాబు, అధ్యాపకులు ఏడుకొండలు, కామాక్షి, రోషిణి, లత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి-పొదలకూరు

పట్టణంలోని కాకాణి రమణారెడ్డి నగర్ అంగన్‌వాడీ సెంటర్‌లో మంగళవారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగనవాడీ టీచర్ మణెమ్మ మాట్లాడుతూ ప్రతేడాది ఆగస్టు1 నుంచి ఏడో తేదీ వరకు అంతర్జాతీయ తల్లిపాల వారోత్స వాలు నిర్వహించడం పరిపాటిగా వస్తోం దన్నారు. అందులో భాగంగా బుధవారం కాకాణి రమణారెడ్డి నగర్‌లో ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి తల్లి గర్భిణిగా ఉన్న సమయంలో బలమైన పోషకాహారం తీసుకోవాలన్నారు. ఆకు కూరలు, పండ్లు, పాలు, గుడ్లు, చేపలు, వేరుశనగ ఉండలు, నువ్వులు, మొలకెత్తిన విత్తనాలను తినడం ద్వారా పాలు సమృద్ధిగా వుంటాయని అన్నారు. తల్లి పాలు తాగడం ద్వారా బిడ్డ ఆరోగ్య వం తంగా ఒటారన్నారు. రొమ్ము కేన్సర్ నుంచి బయట పడే అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో అంగనవాడీ టీచర్లు రత్నమ్మ, లక్ష్మీదేవి, అమరావతి, వెంకట కుమారి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



రేషన్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, టేక్ హోం రేషన్ ప్రారంభం

ప్రజాశక్తి-పొదలకూరు

మండల ంలోని నావూరు, బత్తులపల్లి సచివా లయాల పరిధిలో నావూరు పల్లి అంగన్‌వాడీ సెంటర్‌లో బుధవారం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, టేక్ హోమ్ రేషన్ కార్యక్రమాన్ని, ఆ గ్రామ ప్రెసి డెంట్, గ్రామ పెద్ద వెంగయ్య, ఎం. వెంకటేశ్వర నాయుడులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ పి. స్వర్ణలత మాట్లాడుతూ వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ద్వారా తల్లులకు గర్భిణులకు, బాలింతలకు విద్యార్థులకు ఎంతో ఉపయోగం ఉందన్నారు. టేక్ హోమ్ రేషన్ ద్వారా బాలింతలకు, గర్భిణులకు సరుకులు అందజేయడం ఎంతో ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వసుధ, మాధవి, పద్మ, పెంచలమ్మ ,వెంకటమ్మ, తల్లులు గర్భిణులు, బాలింతలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు: విద్యుత్తు సంస్థలో అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగుల సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపాలంటూ విద్యుత్తు భవన్ ఎదుట ఉద్యోగులు ధర్నా కార్యక్రమం చేపట్టారు. బుధవారం రాష్ట్ర విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యుఇఇయు నాయకుల ఆధ్వర్యంలో ఉద్యోగులు ఈ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి యుఇఇయు రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు, సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్‌లు ముఖ్యఅతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా యుఇఇయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సుధాకర్‌రావు, జకీర్ హుస్సేన్‌లు మాట్లాడుతూ విద్యుత్తు సంస్థ యాజ మాన్యంతో ఉద్యోగ సంఘాల నాయకులు సుమారుగా 20 సార్లకు పైగా చర్చలు నిర్వహిం చారన్నారు. ఇన్ని సార్లు చర్చలు నిర్వహించినప్పటికీ ఉద్యోగుల ప్రధాన సమస్యలైన ఉద్యోగులకు 45 శాతం పిట్ మెంటుతో పి.ఆర్.సి అందజేయాలని, విద్యుత్ కాంట్రాక్టు/అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, జెఎల్.ఎం గ్రేడ్-2 ఎనర్జి అసిస్టెంట్స్ కు ప్రొహిబిషేన్ డిక్లర్ చేయాలని, విద్యుత్ ఉద్యోగులను ఈపిఎఫ్ నుంచి జిపిఎఫ్‌గా మార్చాలని, కారుణ్యానియామకాలు అమలు చేయాలన్న వంటివి నేటి వరకు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. 2022 లో అమలుచేయవలసిన పిఆర్‌సి నేటి వరకు అమలుకు నోచుకోలేదన్నారు. ఉద్యోగుల జీతాలు పెంచక పోవటంమే కాకుండ ప్రభుత్వం జీతాలు తగిస్తాం అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సంస్థలో కాంట్రాక్టు కార్మికులుగా రాష్ట్రం మొత్తంలో 24 వేలు మంది పీసురేటు మీద మరో 6వేలుకు పైగా కార్మికులు సంస్థ అభివృద్ధికి పనిచేస్తున్నారన్నారు. వీరందరినీ



విద్యాత్ భవన్ ఎదుట ధర్నా చేస్తున్న ఉద్యోగులు

ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. జెఎల్ఎం - 2 కార్మికులకు ప్రోహిబిషన్ డిక్లర్ చేయలేదని, ఇప్పటికే రాష్ట్రం మొత్తంలో 200 మంది వరకు మృతి చెందారన్నారు. చనిపోనిన వారి కుటంబంలో ఒక ఉద్యోగ అవకాశం కల్పించమని ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని కోరినా స్పందన కనిపించడం లేదన్నారు. విధి లేని పరిస్థితిల్లో స్ట్రగుల్ కమిటిగా ఏర్పడి ధర్నా కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికుల జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పూనమల్లి కష్ణ, బొజ్జ సుమన్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని వారికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుఇఇయు జిల్లా కోశాధికారి పెంచల ప్రసాద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు శివప్రసాద్ జిల్లా నాయకులు మునికష్ణయ్య,హరి నారాయణ, నాగయ్య,సురేంద్ర,జై శంకర్, విజయరామిరెడ్డి, ముజార్, కొండయ్య, అంకయ్య, అజిత్ రెడ్డి,హాజరతయ్య, గిరి బాబు ,సురేష్,లక్ష్మి పతి కాంట్రాక్టు కార్మికుల జిల్లా నాయకులు మహేష్, ఆరిఫ్,రాజ్ మోహన్,శ్రీనివాసులు, సుబ్రమణ్యం, ఆసిఫ్, శ్రీను,వెంకటేశ్వర్లు, అన్ని డివిజన్ నాయకులు,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోలీసుల సేవలు భేష్..

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలోని బారాషాహీద్ దర్గా ,స్వర్ణాల చెరువులో అట్టహాసంగా జరిగిన రొట్టెల పండుగ బందోబస్త్‌లో పోలీసుల సేవలు అమోఘ మంటూ సిబ్బందికి ఎస్‌పి డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి కితాబిచ్చారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గడిచిన 5 రోజులు పాటు జరిగిన రొట్టెల పండుగ నిఘా నీడలో అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ ఎలాంటి చిన్నపాటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సుమారు 2500 మందితో బందోబస్త్ విజయవంతంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. లక్షల మంది భక్తుల భద్రతను దష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేసిన డ్రోన్, సిసి టివి ఫుటేజి ల ద్వారా బందోబస్తును అనుక్షణం పరిశీలిస్తూ, రద్దీకి అనుగుణంగా సిబ్బందికి సూచనలు చేశామన్నారు. షిఫ్ట్ లకు అతీతంగా ఐదు రోజులు 24గంటల పాటు సిబ్బంది సేవలందించారన్నారు. ప్రధాన దర్గా క్యూ లైన్లు, ఘాట్ ఏరియా, బోటింగ్ పాయింట్, పార్కింగ్ , ట్రాఫిక్ పాయింట్ లను సమన్వయ పరుస్తూ, అన్ని సెక్టార్ లలోని భక్తుల తాకిడిని పద్ధతి ప్రకారం నియంత్రణలో ఉంచుతూ సమర్థవంతంగా బందోబస్తు నిర్వహణ చేశామన్నారు. మానవతా దక్పదంతో విధులు నిర్వహించి 104 మంది తప్పిపోయిన చిన్నారులను తల్లిదండ్రుల చెంతకు చేర్చడమే కాకుండా వద్ధులకు, దివ్యాంగులకు దర్గా దర్శనం , రొట్టెల మార్పిడికి అన్ని విధాల సహకరిస్తూ వారికీ దర్శనాలు సజావుగా జరిగేటట్లు సిబ్బంది సేవలందించారన్నారు. ట్రాఫిక్ సమస్య నివారణలో భాగంగా డైవర్షన్ పాయింట్స్, 13 మేజర్, 12 మైనర్ పార్కింగ్ ప్రదేశాలు, 14 ట్రాఫిక్ జంక్షన్ పాయింట్స్, 74 సాధారణ ట్రాఫిక్ రెగులేషన్ పాయింట్ లలో సుమారు 11,000 పైగా యాత్రికుల వాహనాల పార్కింగ్ సౌకర్యం కల్పించామన్నారు. దర్గా సందర్శనకు వచ్చిన ప్రముఖుల రాకపోకలు, అత్యవసర సేవలకు ఎటువంటి అంతరాయం లేకుండా పోలీసులు ఒక ప్రణాళిక ప్రకారం విధులు నిర్వహించారన్నారు.

పింగళి వెంకయ్య జయంతి

ప్రజాశక్తి-కావలి : స్థానిక వెంగళరావు నగర్ శ్రీపొట్టి శ్రీరాములు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో హ్యాపీ సేవాసంస్థ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ పతాక రూపకర్త పింగళి.వెంకయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పింగళి.వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తదుపరి దాత అన్నగారిపాలెం మాజీ సర్పంచ్ పులగం.రామారావు సహకారంతో విద్యార్థులకు విద్యా పరికరాలు, పలకలు అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం షేక్.మహబూబ్ మస్తాన్, హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఖాసీంబాషా, ఉపాధ్యక్షులు విజయ్. దేవరకొండ, సంస్థ సంఘసభ్యులు చేవూరు. ప్రభుద్య, 18వార్డ్ ఇన్‌ఛార్జ్ షేక్.అబ్దుల్లా, ఉపాధ్యాయులు ఎ.అరుణ, బి.రమాదేవి, సి.అనురాధ, ఆర్.మృదుల, షేక్.సబీయా, వి.హేమలత, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ఆజాదీ భారతావని సగర్వంగా ఆవిష్కరించుకొనే మువ్వన్నెల జాతీయ పతాకం రూపకల్పి "పింగళి వెంకయ్య" 147వ జయంతి కార్యక్రమానికి బుధవారం స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా ఆధ్వర్యంలో కావలి డాక్టర్ గుండె ముదలల దేవదాసు మెమోరియల్ హాస్పిటల్‌లో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.ప్రభాకర్ నాయుడు గౌరవ అతిథిగా హాజరయ్యారు. స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులతో కలిసి, మహోన్నతమైన పింగళి వెంకయ్య చిత్రపటానికి పుష్పమాలను సమర్పించారు. స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, ఖాదర్‌బాషా, షేక్.మస్తాన్, వాయిస్ ఆఫ్ ముస్లిం ప్రెసిడెంట్, మెహబూబ్ సలీంబేగ్, 'మేకోసం' సేవాసంస్థ అధ్యక్షులు రాయపాటి దిలీప్ కుమార్, ప్రియదర్శిని మహిళా మండలి షేక్ ఖాదర్‌బీ, రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రసాదరావు, సంయుక్త సేవాసంస్థ సురేంద్ర, గుడ్‌మెన్స్ బ్రహ్మయ్య, ఆదర్శవంత సేవా ట్రస్ట్ మధుసూదన్ రావు, జాగో సంస్థ జమీర్, రమేష్, 'ది మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్' రఫీ అహమ్మద్, రహీమ్ చారిటబుల్ ట్రస్ట్ అలీం, రాజేశ్వరి, పి.ఆర్.ఒ ఆనంద్, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ తల్లిపాల వారోత్సవాలు



ప్రజాశక్తి-మర్రిపాడు : తల్లిపాలు బిడ్డ అమృతం కన్నా మించిన ఆహారం అని మర్రిపాడు సిడిపిఒ సూపర్‌వైజర్ రాధ అన్నారు. మండల కేంద్రంలోని మెయిన్ అంగన్‌వాడీ కేంద్రంలో జాతీయ తల్లిపాల వారోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు తల్లి పాలపై అవగాహన కల్పించారు. తల్లిపాలు వల్ల వ్యాధినిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లి పాలు పట్టించాలని, ఆరు నెలల వయసు వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జీఎంహెచ్ సుప్రజ, మేరీ, అంగన్‌వాడీ టీచర్లు సుఖాషిణి, చంద్రికలు, శాంతమ్మ, ఎఎన్ఎం రమణమ్మ, ఆశా వర్కర్ సుబ్బమ్మ, ఎంపిహెచ్‌ఎస్ తిరుపతమ్మ, సూపర్‌వైజర్ ఓబయ్య పాల్గొన్నారు.

పలుచోట్ల వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ



ప్రజాశక్తి-ఉదయగిరి : మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం ముఖ్యమంత్రికి సాధ్యమని జెడ్‌పిటిసి మోడే రామాంజనేయులు, కోఆప్షన్ సభ్యులు షేక్.గాజుల తాజుద్దీన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు అధికారిణి పద్మావతి లావణ్య అధ్యక్షతన పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మల్లికార్జున, సూపర్‌వైజర్ షేక్ షర్మ, ప్రమీల, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని మంచాలపల్లి, అనంతసాగరం, కమ్మవారిపల్లెలో జాతీయ తల్లిపాల వారోత్సవాలను అంగన్‌వాడీ ప్రాజెక్టు సిడిపిఒ పద్మావతమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి సంపూర్ణమ్మ, సూపర్‌వైజర్ శారదమ్మ, అంగన్‌వాడీలు భాగ్యమ్మ, సల్మాన్, నూర్జహాన్, డి.భాగ్యమ్మ, ఎఎన్ఎం భాషాబీ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో బుధవారం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య వంతమైన సమాజమే లక్ష్యంతో గర్భిణులు, బాలింతలకు, పిల్లలకు కిట్ల రూపంలో నేరుగా పౌష్టికాహారం అందించేందుకే ఈ కొత్తవరవడి ప్రవేశపెట్టిందని తహశీల్దార్ సయ్యద్ జబ్బార్ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండారెడ్డిగారి దిలీప్ కుమార్, ఎంపిటిసి మండల కన్వీనర్ ఆంద్రా బాల గురవారెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కావతి, ఎపిఎం వైనరాత్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక వెలుగు కార్యాలయంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మావతి వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ పంపిణీ ప్రారంభించే కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్య అతిథులుగా తహశీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ జానకిరామ్, మల్లయ్య, డాక్టర్ శ్రీనివాసులు రెడ్డిలు పాల్గొని టేక్ హోమ్ రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎపిఎం విజయలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ సర్పంచ్ గుండారి మంజుల, జక్కుపల్లి గూడూరు సర్పంచ్ బండ్ల సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో జగనన్న టేక్ హోమ్‌రేషన్ కార్యక్రమాన్ని కావలి ఎంఎల్ఏ ప్రతాప్‌కుమార్ రెడ్డి సహకారంతో బుధవారం గర్భిణులు, బాలింతలకు పోషక కిట్లను అందజేశారు. కార్యక్రమంలో విశ్వనాథరావుపేట ఉపసర్పంచ్ పెండి వెంకటేశ్వర్లు, నాయకులు గుండారి శ్రీనివాసులు, వార్డ్ సభ్యులు బొంత సుధీర్, అంగన్‌వాడీ టీచర్ నిర్మల, ఆయాలు భాగ్యమ్మ, గుర్రం రాణి, బి.లక్ష్మి, రమ్య, రాణి, ఎఎన్ఎంలు రూత్, సురేఖ, ఆశ కార్యకర్తలు సునీత, విజయ, పెద గూడూరు నాయకులు అంకాల బండి పల్లి వరద రెడ్డి, కోటే రాంబాబు, అంగన్‌వాడీ టీచర్స్ వై.ధనమ్మ, సిహెచ్.ప్రశాంతి, ఎం.రమాబాయి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : బాలింతలు, గర్భిణులు ఇంటికే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను ప్రభుత్వం టేక్ హోమ్ రేషన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని యల్లాయపాలెం ప్రధాన అంగన్‌వాడీ కేంద్రంలో టేక్ హోమ్ రేషన్ కార్యక్రమాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వి.పద్మావతి, మహిళా పోలీస్ బి మేరీ, హెల్త్ ఎఎన్ఎంలు సుకన్య, వైద్య సిబ్బంది శ్రీలత, నుర్జహన్, నరహరి, నాయకుడు, మాభాషా పాల్గొన్నారు.

సచివాలయంలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-బిట్రగుంట : విశ్వనాథరావుపేట బిట్-2 గ్రామ సచివాలయంలో బుధవారం కావలి ఆర్‌డిఒ శీనానాయక్, బోగోలు తహశీల్దార్ హేమంత్‌కుమార్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, సచివాలయ సెక్రెటరీ చైతన్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

'గీతాంజలి' విద్యార్థిని ప్రతిభ



ప్రజాశక్తి-కోవూరు : ప్రముఖ యూరోపియన్ విమాన తయారీ సంస్థ ఎయిర్‌బస్ నిర్వహించిన ఏరోథాన్ 5.0లో గీతాంజలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యార్థిని శ్రావణి రూ.11 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం అర్హత సాధించి తన సత్తా చాటుకుంది. ప్రముఖ బహుళ జాతీయ సంస్థ ఎయిర్‌బస్‌లో ఉద్యోగానికి శ్రావణి ఎంపికవడం గర్వకారణమన్నారు.

వాటర్ డ్రమ్ము వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలిలోని నార్త్ జనతాపేటలో ఉన్న బి.సి. బాయ్స్ హాస్టల్-2లో టివిఎస్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం బి.సి.బాయ్స్ హాస్టల్-2 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ బండికోటి.చలపతిరావు అధ్యక్షతన చెత్త బుట్టలు, వాటర్ డ్రమ్ము వితరణ చేశారు. చైర్మన్ తోట.వెంకటేశ్వర్లు తన సంస్థ నిధులతోఈ వస్తువులను వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కావలి డివిజన్, అసిస్టెంట్ బి.సి.హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె.సుధాకర్ మాట్లాడారు. టివిఎస్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తోట.వెంకటేశ్వర్లు, కావలి డివిజన్ అసిస్టెంట్ బి.సి. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె.సుధాకర్, బి.సి. బాయ్స్ హాస్టల్-2 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ బండికోటి. చలపతిరావు, ఆర్యవైశ్య అన్నదాన ట్రస్ట్ వైస్‌చైర్మన్ బి.వెంకటేశ్వరరావు, టివిఎస్ ట్రస్ట్ సెక్రటరీ గాదిరెడ్డి.హరినాథ్, జాగో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులైన జమీర్‌బాషా, ట్రస్ట్ సభ్యులు గుణకల.శివయ్య, గాదిరెడ్డి. మురళీకృష్ణ, ఎ.హజరతయ్య, హాస్టల్ ఆఫీసు సబార్డినేట్ కె.శ్రీకాంత్ ఉన్నారు.

క్రీడాకారుల ప్రతిభ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జులై 29 , 30 తేదీలలో అనకాపల్లిలో రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ గ్రాఫిలింగ్ ఛాంపియన్షిప్ 2023 పోటీలలో జిల్లా ఆత్మకూరులోని ది కింగ్స్ మార్షల్ ఆర్ట్స్ యు.రాంబాబు కోచింగ్ సెంటర్ శ్రీనివాస స్కూల్లో శిక్షణ పొందుతున్న స్టూడెంట్స్ శేషు, లోకేష్, ఎస్.విమలేష్, విజయ్, ఎస్.కె మహమ్మద్, ఫజల్, భవదీప్, అండర్ -11, 13,15 విభాగంలో బంగారు పతకాలు సాధించారు. డిసెంబర్ 29, 30, 31 తేదీలలో వైజాగ్ లో జగనన్న నేషనల్ పోటీలలో ఈ ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాసులు, జిల్లా కోచ్ ప్రేమ్‌కుమార్, కోశాధికారి సత్యసాయిలు యు.రాంబాబును అందరూ అభినందించారు.

9న శాంతియుత ర్యాలీ

ప్రజాశక్తి-ఉదయగిరి : మణిపూర్‌లో జరుగుతున్న విధ్వంస కాండను నిరసిస్తూ 9న సమైక్య క్రైస్తవ జాయింట్ యాక్షన్ కమిటీతో సంఘీబావ శాంతి ర్యాలీ నిర్వహిం చనున్నట్లు బుధవారం కమిటీసభ్యులు పేర్కొన్నారు. తహశీల్దారు కార్యాల యంలో కరపత్రాలను వారు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ 3నెలలుగా మణిపూ ర్లో జరుగుతున్న క్రూరమైన సంఘటనలు బాధాకరమన్నారు. జెఎసి నాయ కులు కాకు. వెంకయ్య, ఎలిషాపుమార్, అబ్రహం, ఆనందరావు, జాషువా, ఆరోన్ పాల్గొన్నారు.

మణిపూర్ అరాచకాలపై సిపిఎం నిరసన

ప్రజాశక్తి-కావలిరూరల్



నినాదాలు చేస్తున్న గిరిజనులు

మణిపూర్, హర్యానాలో జరుగుతున్న మత విద్వేషాలకు నిరసనగా బుధవారం 38వ వార్డు చెరువు కట్ట గిరిజన కాలనీలో సిపిఎం ఆధ్వర్యంలో మహిళలు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య పాల్గొని మాట్లాడుతూ ఇటీవల కాలంలో బిజెపి మత సంస్థలు మత విద్వేషాలను రెచ్చగొడుతూ, కులమతాల మధ్య చిచ్చుపెడుతూ అరాచకాలకు పాల్పడుతున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలు, వెనుకబడిన కులాలపై దాడులు ఎక్కువయ్యాయన్నారు. అందుకు నిదర్శనంగా మణిపూర్, హర్యానాలో జరుగుతున్న మత ఘర్షణలే అని తెలిపారు. మణిపూర్‌లో బలమైన మైతీలకు అక్కడి బిజెపి ప్రభుత్వం కొన్ని మత సంస్థలు మైతీలను బలపరుస్తూ కుకీ ఎస్‌టి గిరిజనులపై దాడులు చేయిస్తూ చర్చిలను ధ్వంసం చేయిస్తూ వారి సంపదను ధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. ఇద్దరి మహిళలను నగ్నంగా తిప్పిన సందర్భాలు సామూహిక అత్యాచారాలు చేసిన ఘటనలు ఉన్నాయన్నారు. అంతేకాకుండా హర్యానాలో కూడా మత ఘర్షణలు జరుగుతున్నాయని అక్కడ మైనారిటీలపై దాడులు జరుగుతున్నాయని ఇద్దరు భద్రతా సిబ్బందితోపాటు ఐదు మంది చనిపోవడం కూడా జరిగిందని తెలిపారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన ప్రధానమంత్రి మోడీ ఘోరంగా విఫలమవుతున్నారని విమర్శించారు. జరుగుతున్న మత విధ్వంసకాండలను సిపిఎం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇంత జరుగుతున్నా రాష్ట్రంలో ఉన్న వైసిపి, ప్రతిపక్షంలో ఉన్న టిడిపి, ఈ రెండు పార్టీలు కూడా ఇంత విధ్వంసకాండ జరుగుతున్న నోరు విప్పకుండా కేంద్రానికి భజన చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు భోగిశెట్టి కిష్టయ్య, పి.సుబ్రహ్మణ్యం, మేడ వెంకటేశ్వర్లు, స్థానికులు పాల్గొన్నారు.

మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి ఘన స్వాగతం

ప్రజాశక్తి-జలదంకి



కరపత్రాలు అందజేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

ఉదయగిరి వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డికి కమ్మవారిపాలెం సర్పంచ్ తమ్మినేని సతీష్ నాయుడు, జలదంకి మండల కన్వీనర్ చేవూరు జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. బుధవారం కమ్మవారి పాలెం పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి మాజీ ఎంఎల్ఏ వంటేరు వేణుగోపాల్‌రెడ్డి హాజరై మేకపాటి రాజగోపాల్‌రెడ్డితో కలిసి గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మళ్లీ రాష్ట్రంలో జగనన్న పాలన వస్తుందని వచ్చే ఎన్నికలలో వైసిపి రాష్ట్రంలో విజయం సాధిస్తుందన్నారు. ప్రజలంతా వైసిపితోనే ఉన్నారన్నారు. నాడు-నేడులో పాఠశాలలన్నీ ఎంతో అభివృద్ధికి నోచుకున్నాయని కావాలనే ప్రతిపక్షాలు పాఠశాలలపై లేనిపోని విమర్శలు చేస్తున్నారు. హెల్త్ క్లినిక్ సెంటర్లో గర్భిణులకు పౌష్టిక ఆహారం సిడిపిఒ పద్మజ ఆధ్వర్యంలో రాజగోపాల్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు పాలవల్లి మాలకొండారెడ్డి, సొసైటీ చైర్మన్ కలికిరెడ్డి రవీంద్రరెడ్డి, జెడ్‌పిటిసి శివలిలమ్మ, సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, ఎంపిడిఒ శ్రీధర్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఎఇఇ సతీష్, ఎపిఎం శ్రీధర్ రావు, ఎలక్ట్రికల్ ఎఇ చంద్రశేఖర్, పిఆర్ఎఇ వై.వాణి, వ్యవసాయ అధికారిణి శైలజ, హౌసింగ్ ఎఇ ప్రసాద్, ఎపిఒ శ్యామల, ఆర్ఐ శ్రీనివాస్, తదితరులున్నారు.

అధికారుల తోడ్పాటు తప్పనిసరి

ప్రజాశక్తి-ఉదయగిరి



మాట్లాడుతున్న ఎంపిడిఒ మల్లికార్జున

వైఎస్ఆర్ గృహాలు మంజూరైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణాలు చేపట్టడానికి అధికారుల తోడ్పాటు ఉంటుందని ఎంపిడిఒ మల్లికార్జున పేర్కొన్నారు. బుధవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేపట్టిన పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రతిష్టాత్మక చేపట్టిన వైఎస్ఆర్ గృహాలను లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టాలన్నారు. అందుకు ఏర్పాట్లు అధికారులు సమకూరుస్తారని తెలిపారు. సొంతంగా నిర్మాణాలు చేపట్టాలన్న కాంట్రాక్టర్ ద్వారా నిర్మాణాలు చేపట్టాలన్న నిర్ణయాలు తెలిపి అధికారులకు నిర్మాణాలు చేపట్టేందుకు సహకరించాలన్నారు. అప్పుడే అన్ని వసతులు సమకూరుతాయని ప్రతిఒక్క లబ్ధిదారులు గుర్తించి అధికారులకు సహరించి నిర్మాణాలు చేపట్టాలన్నారు. అలాగే ఇన్‌ఛార్జి హౌసింగ్ డిఇ రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో 897 పక్కా గృహాలు 870 మంది లబ్ధిదారులను మ్యాపింగ్ చేసి 730 మందికి జియో ట్యాగింగ్ చేశామన్నారు. 593 మంది లబ్ధిదారులు గృహాలు ప్రారంభించారన్నారు. అర్హులైన లబ్ధిదారులు త్వరగా తమ నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ హర్షవర్ధన్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మంచినీటి వనరులను రక్షించుకుందాం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మానవ మనుగడకు నీరు చాలా అవసరమని, ప్రతిరోజు నీటిని ఆదా చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేంద్రం జిల్లా యూత్ ఆఫీసర్ ఎ.మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు వారి సహకారంతో సెడ్ సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోనే ఎస్ఎస్‌వి జూనియర్ కాలేజీ ప్రాంగణంలో విద్యార్థులకు వర్షపు నీటిని ఒడిసి పట్టడం దాని ప్రాముఖ్యత ఉపయోల అవగాహన, భూగర్భ జలాల ఉపయోగాలు మొక్కలు పెంపకం వాటిపై అవగాహన కల్పించారు. వర్షపు నీటిని కట్టడి ఎలా చేయాలి.. భూగర్భ జలాలు ఎలా పెంపొందించాలనే అంశంపై ఎస్ఎ రైటింగ్ వ్యాచారచన పోటీలను, డ్రాయింగ్ రూపంలో నిర్వహించారు. వర్షపు నీటిని కట్టడి చేసే విధానాన్ని ప్రాక్టికల్‌గా కాలేజీ ప్రాంగణంలో ఇంకుడు గుంతను నిర్మించి వీటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌వి కాలేజీ కస్పాండెంట్, ప్రిన్సిపాల్ అశోక్, చంద్రారెడ్డి, అధ్యాపకులు కొండ వెంకటేశ్వర్లు, మల్లికార్జున్ రావు పైప్రోగ్రాంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సెడ్ సంస్థ అధ్యక్షులు వాగాల శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించి అవగాహన చైతన్య కార్యక్రమాలను నిర్వహించారు.

లాగిన్‌లో నమోదు చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మున్సిపల్ పరిధిలోని వైఎస్ఆర్ జగనన్న లేఅవుట్‌లో నిర్మాణాలు పూర్తయిన ఇళ్లకు విద్యుత్, తాగునీటి సరఫరాకు సంబంధించిన వివరాలు సచివాలయం నాటి సెక్రటరీ లాగిన్‌లో నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు ప్రకటనలో తెలియజేశారు. జగనన్న లేఅవుట్లలో నిర్మాణాలు జరుగుతున్న ఇళ్లను పరిశీలించి పూర్తయిన వాటికి మౌలిక వసతుల కల్పనలో భాగంగా విద్యుత్ తాగునీరు అందించడం మున్సిపల్ విధుల్లో భాగమన్నారు. వార్డు అమినటీస్ ఈ విధులు బాధ్యతగా నిర్వహించాలని ఆయన కోరారు.

ఎంఎల్ఎ మేకపాటిని కలిసిన పిఎసిఎస్ చైర్మన్లు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ఎంఎల్ఎను సన్మానిస్తున్న నూతనంగా ఎన్నికైన చైర్మన్లు

ఆత్మకూరు సిండికేట్ ఫార్మర్స్ సొసైటీ చైర్మన్‌గా ఎంపికైన సానా వేణుగోపాల్ రెడ్డి, బట్టేపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్‌గా ఎంపికైన బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డిలు ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డిని బుధవారం నెల్లూరులోని మేకపాటి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డిని శాలువాలు కప్పి పూలమాలలతో సన్మానించారు. తమను చైర్మన్లుగా ఎంపిక చేయడంపై ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డికి, మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ చైర్మన్ పదవులు లభించిన సానా వేణుగోపాల్ రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డిలకు అభినందనలు తెలుపుతున్నామని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయానికి పెద్దపీట వేస్తూ రైతులందరీ కోసం అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి, రైతులందరికీ సేవలందించాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా పిఎసిఎస్ చైర్మన్లుగా ఎంపికైన సానా వేణుగోపాల్ రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డిలు మాట్లాడుతూ తమపై నమ్మకంతో తమకు ఈ పదవులు అప్పగించిన మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డికి, ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డికి మంచిపేరు తీసుకొచ్చేలా విధులు నిర్వహిస్తామన్నారు. సొసైటీల తరపున రైతులకు అవసరమైన రుణాలు అందించడంతో పాటు వ్యవసాయ సామాగ్రిని అందచేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తామని, రైతుల సలహాలు తీసుకుని సొసైటీలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపిపి కేతా వేణుగోపాల్ రెడ్డి, మాధవరెడ్డి, బట్టేపాడు సర్పంచ్ చెరుకూరు చిన్నవెంచయ్య, నువ్వురుపాడు వైసిపి నాయకులు గడ్డం శ్రీనివాసులు రెడ్డి, బోయిలచిరివెళ్ల సర్పంచ్ బొలిగెర్ల వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-సీతారామపురం



బహుమతులు అందజేస్తున్న కాకర్ల సురేష్

మొహర్రం పండుగ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో సీతారామపురంలో నిర్వహించిన కెఎన్ఆర్ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బుధవారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, టిడిపి నియోజకవర్గ నాయకులు కాకర్ల సురేష్ బహుమతులను ప్రదానం చేశారు. విజేతగా నిలిచిన బుచ్చి టీముకు రూ.15116, రన్నరప్‌గా నిలిచిన సీతారామపురం టీముకు రూ.10116, మూడవ బహుమతిగా ఉదయగిరికి చెందిన టీముకు రూ.5116 నగదు బహుమతులను ఆయన అందించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ యువతలో ఉత్తేజాన్ని తీసుకు రావడానికి నిర్వహించే ఇటువంటి కార్యక్రమంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ భాగస్వామి కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమ ట్రస్ట్ ద్వారా ఇప్పటికే ఎన్‌టిఆర్ ఆరోగ్య సంజీవని, అన్న క్యాంటీన్, స్కిల్ డెవలప్మెంట్, కుట్టుమిషన్, డ్రైవింగ్, బ్యూటీషియన్ కోర్సులలో ఉచిత శిక్షణ, వృద్ధులు పేదలు పలు వ్యాధులతో బాధపడుతున్న వారికి తన వంతు ఆర్థికసాయం చేస్తూ నియోజక వర్గంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చేస్తుందని, ట్రస్ట్‌కు చెందిన ప్రతి కార్యక్రమం అమలులో కాకర్ల ట్రస్ట్ వలంటీర్ల పాత్ర కీలకమన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 60 మెడికల్ క్యాంపులను నిర్వహించామని త్వరలో సీతారామపురంలో రెండవ సారీ మెడికల్ క్యాంపు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ మండల కోఆర్డినేటర్ ముత్తూరు సుమన్, మాజీ ఎంపిటిసి సోమనపోయిన రాజశేఖర్, పిడుగు జయరాములు, కప్ప నరసింహారాజు, షేక్.బాబు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

బళ్లారి రాఘవ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఉదయగిరి : ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో బుధవారం బళ్లారి రాఘవ తాడిపత్రి రాఘవాచార్యులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కరుణాసాగర్ అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పుష్పనివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యార్థి కార్యకలపాలా అధికారి డాక్టర్ టి.గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్



ఆత్మకూరు పురపాలక పరిధిలోని మినీ బైపాస్ రోడ్డులో ఉన్న గిరిజన సమీకృత హాస్టల్లో బుధవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని పిల్లల ఆరోగ్యం దృష్ట్యా హాస్టల్ సిబ్బంది సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ఆ సమయంలో హాస్టల్ వార్డెన్ లేకపోవడంతో సిబ్బందితో మాట్లాడారు. హాస్టల్ పరిసరాల్లో కరకంప చెట్లు చెత్తాచెదారం ఉండడంపై ఆయన అసంత తీర్ధం చేశారు. జెసిబి ప్రోగ్రాం ద్వారా పరిసరాలను పరిశీలన ఉంచుకునేలా పనులు చేయించాలని వారిని సూచించారు. వంటగది వద్ద నీరు నిల్వ ఉండడంతో మరోసారి ఇలా లేకుండా జాగ్రత్త వహించాలని సిబ్బందితో తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. ఆయనవెంట రెండో వార్డ్ కౌన్సిలర్ శివకోటరెడ్డి, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

వలంటీర్‌కు సన్మానం



ప్రజాశక్తి-కావలి : 33వ వార్డుకు చెందిన వలంటీర్ రసపుత్ర మౌలికను బుధవారం సన్మానించారు. వలంటీర్ క్లస్టర్‌లోని చిత్తాతూరివారివీధికి చెందిన చిత్తాతూరి మోహనమ్మకు ఆరోగ్యం బాగాలేక పోతే, మోహన్ అమ్మ నెల్లూరులోని కుమార్తె ఉండడంతో గత నాలుగు మాసాలుగా నెల్లూరు వెళ్లి ఆమెకు పింఛను ఇస్తూ వస్తుంది. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం రసపుత్ర మౌలికకు సన్మానం చేశారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జి అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, సచివాలయం కన్వీనర్ పెసల వెంకటేశ్వర్లు, వార్డులోని గృహసారథులు దారా సునీత, చిల్లర నరసింహారావు, గురజాల రవి, రామ్మోహన్ సింగ్, వేగూరు రేఖ, తదితరులు పాల్గొన్నారు.

ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ సమావేశం

ప్రజాశక్తి-కావలి : ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ కావలి ప్రెసిడెంట్ ఎస్.శివకుమార్ ఆధ్వర్యంలో డి.ఎల్.డి.ఒ. ప్రాంగణంలో బుధవారం అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ ఎస్.శివకుమార్ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 21, 22వ తేదీల్లో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు కావలి నుంచి 200మంది పైచిలుకు ఉద్యోగులు, కావలి డివిజన్ నుంచి 600మంది పైచిలుకు ఉద్యోగులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ రాజు, వైస్ ప్రెసిడెంట్ దీక్షితులు, ఉమాశంకర్, వీరయ్య, అశోక్, మహిళా కార్యదర్శులు ప్రశాంతి, మమత, ప్రమీల, మెర్సీ, రత్నం, శ్రీలత, సచివాలయ ఉద్యోగులు అరుణ్, ప్రసాద్, పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణారెడ్డి, శాంతి, రాజ్యలక్ష్మి, తదితరులు హాజరయ్యారు.

5న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-ఉదయగిరి



ఉదయగిరి మండల సర్వసభ్య సమావేశం 5వ తేదీన స్థానిక స్త్రీశక్తి భవనంలో ఎంపిపి మూలె పద్మజ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ మల్లికార్జునరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. తాగునీరు ఉపాధి హామీ రెవెన్యూ వ్యవసాయ శాఖ పంచాయతీరాజ్ గృహ నిర్మాణ శాఖ సమీక్ష ఉంటుందన్నారు. అనంతరం మండలంలో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మండలంలోని దాసరిపల్లి, జీ చెరువుపల్లి పంచాయతీల్లో ఖాళీగా ఉన్న ఒక్కక్క గ్రామ వలంటీర్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు శుక్రవారం లోపు దరఖాస్తులు దాఖలు చేసుకోవాలని ఆయన కోరారు.

రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-సీతారామపురం : ఆత్మ ఆధ్వర్యంలో సీతారామపురం బిట్-2 రైతు భరోసా కేంద్రంలో మండలంలోని పలు రైతులకు వ్యవసాయ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ పరిశోధన కేంద్ర శాస్త్రవేత్త పి.మధుసూదన్, జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు జి.లక్ష్మిమాధవి, జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారి శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ కలుపు యాజమాన్యం, కొత్త రసాయనాల గురించి చర్చించారు. ఎఇఒ నారాయణ, వీఎఎలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : పంటల సాగు, తెగుళ్ల నివారణ, పురుగు మందులు ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహనను శాస్త్రవేత్త మారుతీదేవి కల్పించారు. బుధవారం స్థానిక బిట్ -1 రైతు భరోసా కేంద్రంలో జిల్లా వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు విజయ్ కుమార్ నాయక్, ఎఒలు శైలజకుమారి, ఆంజనేయులు నాయక్, విజయరాజు, రామ్మోహన్, హెచ్ఒ జయశ్రీ, ఎఇఒ భోగ్యం సుధీర్ రైతులున్నారు.

జాతీయస్థాయి అవార్డులు గెలుచుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు



ఎంఎల్‌సిని సన్మానిస్తున్న దృశ్యం

నెల్లూరు నగరంలోని సరస్వతి నగర్ కృష్ణచైతన్య జూనియర్ కళాశాలలో జరిగిన ఇన్‌స్పైర్ మనకు ఓరియంటేషన్ కార్యక్రమానికి ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్‌స్పైర్ మనకులో భాగంగా జిల్లా స్థాయిలో రూపొందించాల్సిన సైన్స్ ఆవిష్కరణలపై సైన్స్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు వివరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇన్‌స్పైర్ మనకు ఓరియంటేషన్ కార్యక్రమానికి హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతేడాది ఇన్‌స్పైర్ మనకు అవార్డ్స్‌లో జిల్లా, రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయి పాల్గొన్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఎక్కువ సైన్స్ ప్రాజెక్ట్‌లు జాతీయస్థాయి అవార్డులను గెలుచుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎంఎల్‌సిగా ఉపాధ్యాయులకు సేవలు అందిస్తుండడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్య ఉన్న అందుబాటులో ఉంటూ పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నారు.

ధర్నా జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ఎపి రైతుసంఘం పిలుపు మేరకు ఆగస్టు 7వ తేదీ చలో విజయవాడ రైతుల ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌కె షాన్‌వాజ్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ఇందుకూరుపేటలో రైతులకు కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతులను చిన్నచూపు చూస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తరహాలో ఆంధ్రాలో కూడా ప్రతి రైతు, కౌలు రైతుకు ఎకరానికి రూ.10వేలు సాగు సాయం అందించాలన్నారు. పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులను దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, ఉపకరణాలను 90శాతం సబ్సిడీతో అందించాలన్నారు. సిపిఐ నేతలు పాల్గొన్నారు.

టిబిఆర్ షాపింగ్‌మాల్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి



షాపింగ్ ఆవరణాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి



పూజ నిర్వహిస్తున్న జి.డి.దివాకర్, కందుకూరి, వింతా కష్ణారెడ్డి, తదితరులు

ఆర్ టి సి బస్టాండు ఎదురుగా, జిడి కాంప్లెక్స్ (ఓల్డ్) లో నూతనంగా "టి.బి.ఆర్. ఫేవరెట్ షాపి ఫ్యామిలీ షాపింగ్ మాల్" ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, పి.ఎ.బి.సి.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.డి. దివాకర్, కందుకూరి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ అధినేత కందుకూరి వెంకటసత్యనారాయణ, కందుకూరి గ్రూప్ వైస్‌చైర్మన్ ఐ.వి.విజయభాస్కరరావు, ప్రముఖ జ్యోతిష్యులు వింత కృష్ణారెడ్డి ప్రారంభోత్సవం కార్యక్రమానికి విచ్చేశారు. వారికి 'టి.బి.ఆర్.ఫేవరెట్ షాపి ఫ్యామిలీ షాపింగ్ మాల్' నిర్వాహకులు తుమ్మల బ్రదర్స్ భాస్కర్ రెడ్డి, అశోక్ రెడ్డి, వంశి రెడ్డి, సిబ్బంది, మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ వస్త్రప్రపంచంలో దేశంలోనే కావలి "మినీ బాంబే"గా పేరు గాంచిందన్నారు. వస్త్ర అభిమానులకు అన్ని రకాల వస్త్రాలను అందుబాటులో ఉంచి, సరసమైన ధరలకు లభించేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకొని వివాహాది శుభకార్యాలకు వస్త్రాలు కొనుగోలు చేయాల్సిందిగా వారు కోరారు. అలాగే 'టి.బి.ఆర్. ఫేవరెట్ షాపి ఫ్యామిలీ షాపింగ్ మాల్ దినదినాభివృద్ధి చెంది, నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంతోపాటు మంచి లాభాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టి.బి.ఆర్. ఫేవరెట్ షాపి ఫ్యామిలీ షాపింగ్‌మాల్ అధినేతలు 'తుమ్మల బ్రదర్స్' మాట్లాడుతూ తమ షాపింగ్‌మాల్‌లో కొనుగోలుదారులకు అనువైన సదుపాయం కల్పించి, చిన్న వయసు నుండి పెద్దల వరకు కొనుగోలుకు అవసరమైన సరికొత్త దుస్తులను అందుబాటులో ఉంచడంతోపాటు సరసమైన ధరలకు మరిన్ని ఆఫర్ల అవకాశం కల్పించామన్నారు. లెమన్ షిఫాన్, జార్జిట్, బ్రోస్కో, వినేన్, డోలా బెనారస్ పట్టు, అలాగే ధర్మవరం, బెనారస్, ఉప్పాడ, ఆరణీ, పోచంపల్లి గద్వాల్, పట్టుచీరలు ప్రారంభోత్సవ ఆఫర్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని తమకు సహకరించాల్సిందిగా వారు కోరారు. ప్రతి రూ.1,000 చీరల కొనుగోలు బిల్లుపై అదనంగా ఇవ్వబడిన ఛాలెంజ్ ఆఫర్స్‌కు కొనుగోలుదారులు ఆకర్షితులయ్యారు. ఈ షాప్ ప్రారంభోత్సవంలో జి.డి. దివాకర్ రిబ్బన్ కట్ చేయగా, కందుకూరి వెంకట సత్యనారాయణ, జ్యోతిష్యులు వింత క్రిష్ణారెడ్డిలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రొప్రైటర్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ కావలి పట్టణ, పరిసర ప్రాంతప్రజలకు అందుబాటు ధరలలో నాణ్యమైన వస్త్రాలు అందిస్తామని, నూతన షోరూంలో అన్ని పట్టుచీరలు లభ్యమవుతున్నాయని తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి రూ.1000 కొనుగోలుపై అదనంగా 'ఒక చీర పది రూపాయలకే' లభిస్తుందన్నారు. ఈ ఆఫర్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మహిళల అభ్యున్నతికి 'మహాశక్తి'

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మహిళల అభ్యున్నత కోసం మహాశక్తి పథకం టిడిపి ప్రవేశపెట్టిందని కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మైపాడు గ్రామంలో మహాశక్తి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయనను మైపాడు మహిళా మణులు గజమాలతో సత్కరించారు. లేబూరు మహిళలు పెద్ద ఎత్తున దినేష్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. పార్టీ మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి, కార్యనిర్వాహక కార్యదర్శి చెంచుకిషోర్ బాబు, చేముకుల కృష్ణ చైతన్య, బిసిసెల్ నాయకులు అనిల్, మైపాడు టిడిపి నేత లెనిన్, నాయకులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తాపడి మహిళ మృతి

ప్రజాశక్తి-దగదర్తి : ట్రాక్టర్ బోల్తా పడడంతో ఇసుకపల్లి హరిజనవాడకు చెందిన ప్రసన్న (26) అక్కడికక్కడే మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. మరో మహిళ పరిస్థితి సీరియస్‌గా ఉండటంతో 108 వాహనంలో కావలి ఏరియా ఆసుపత్రికి తరలించారని స్థానికులు తెలిపారు. ఎస్‌ఐ విజయ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. మృతి చెందిన మహిళను పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరుకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.